Aug 14, 2020, Andhra Jyothi, Hyderabad, Page 2
AVE: INR 21,420, Circulation: 116,459

# ఆర్థిక సూచీలకు
# ఐఎస్‌బీ పోర్టల్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్):ఆర్థిక వ్యవస్థ రికవరీని ఎప్పటికప్పుడు విశ్లేషించడానికి అవసరమైన వివిధ సూచీలను (హై ఫ్రీక్వెన్సీ ఇండికేటర్లు-హెచ్‌ఎఫ్‌ఐ) పోర్టల్ ద్వారా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అందుబాటులోకి తెచ్చింది. ఇందు కోసం https://indiadataportal.com/jsi పోర్టల్‌ను ప్రారంభించింది. జంప్‌స్టార్ట్‌ఇండియా ఎట్ ఐఎస్‌బీ కార్యక్రమం కింద ఈ పోర్టల్‌ను ప్రారంభించినట్లు ఐఎస్‌బీ తెలిపింది. ఆర్థిక వ్యవస్థ తీరును సూచించే రోజు, నెలవారీ కీలకమైన సూచీలను ఈ పోర్టల్‌లో చూడవచ్చని విధాన రూపకర్తలు, జర్నలిస్టులు మొదలైన వారికి ఇది ఉపయోగపడుతుందని ఐఎస్‌బీలోని భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశ్విన్ చాత్రే తెలిపారు.